తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
24 మే 2026
పేజీలు : 8
Follow :



# “400 మీటర్ల డంప్‌తో కోట్ల దోపిడి సింగరేణిలో ఓబీ స్కామ్ బట్టబయలు



వార్తా లోపలి పేజీలో



## జూన్ 10 నాటికి పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలి.. కలెక్టర్ కోయ శ్రీహర్ష..

❍ విద్యుత్, ఇంటర్నెట్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలి..

❍ పాలకుర్తి నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్


**గోదావరిఖని, జనంసాక్షి :**
పాలకుర్తిలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 10 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తిలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూనూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 10 నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయ నిర్వహణకు అవసరమైన విద్యుత్, ఇంటర్నెట్, తాగునీటి తదితర మౌలిక సదుపాయాలను కూడా అదే గడువులో పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అధికారులు తరచూ పనులను పర్యవేక్షిస్తూ పనుల పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయ భవనం అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఈఈ పీఆర్ శంకరయ్య, తహసీల్దార్ సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

### ప్రాణాలు పోతేనే
## పట్టించుకుంటారా..!
### కంచే వేయడం మరిచిన విద్యుత్ అధికారులు

**ఆర్మూర్,మే23(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రీమియర్ బార్ కి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంచె తెగి ప్రమాదకరంగా మారింది.నిత్యం రద్దీగా వందలాది వాహనాలు,పాదచారులు వెళ్తున్న మార్గంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవడంతో అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.గత కొన్ని నెలల క్రితం గుర్తుతెలియని వాహనం కంచెకు తగిలి ఉడిపోయింది.ఆనాటి నుండి కంచెను ఏర్పాటు చేయక పోవడం, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ద్విచక్ర వాహనదారులు,పాద చారులు ఏమరపాటుగా వ్యవహరిస్తే ప్రాణాలు పోవడం ఖాయమని ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది.ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని కంచెను ఏర్పాటు చేయవలసిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి
### ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్
### ఫామ్ 1,2,3,4 అప్డేషన్ త్వరితగతిన చేపట్టాలి





**నిజామాబాద్ అర్బన్ మే 23 జనంసాక్షి :**
హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మరియు రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు.జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్. పాల్గొన్నారు.

### అన్నవరం-వైజాగ్ ప్రత్యేక తీర్థయాత్ర టూర్‌కు
## కరీంనగర్-1 డిపో ఏర్పాట్లు



**కరీంనగర్ టౌన్, మే 23,( జనంసాక్షి)**
భక్తుల కోసం కరీంనగర్-1 డిపో ప్రత్యేక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసింది. డిపో మేనేజర్ ఐ. విజయ మాధురి తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రత్యేక యాత్రకు సంబంధించిన సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 27న బుధవారం సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుండి బయలుదేరనుంది.ఈ యాత్రలో అన్నవరం, సింహాచలం, పిఠాపురం, వైజాగ్ బీచ్, ద్వారక తిరుమల ప్రాంతాల దర్శనం కల్పించనున్నారు. యాత్ర ముగిసిన అనంతరం బస్సు మే 29 శుక్రవారం రాత్రికి కరీంనగర్ చేరుకోనుంది.ఈ టూర్ ప్యాకేజీకి పెద్దలకు రూ.3,500, పిల్లలకు రూ.2,625గా ఛార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల వారు 73828 49352, 99592 25920, 80746 90491 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ లో పదవులే ముఖ్యం ప్రజా సమస్యలు కాదు

○అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి
○కేంద్రం నుంచి నిధులు నిండుగా వస్తున్నాయి..
○రాష్ట్రం నుంచి సున్నా
○అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 23 జనంసాక్షి :** ఇందూరు అర్బన్ అభివృద్ధికి నిధులుఇప్పించండి... లేదా రాజీనామా చేయండి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. జిల్లాపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రజలను మభ్యపెడుతూ ముందుకు సాగుతుందన్నారు. వైఎస్ఆర్, డీఎస్ మాదిరిగా.. రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ జోడీ లక్కీ అంటున్నారు కానీ..కేవలం జేబులు నింపడానికి జోడీ కలిసిందన్నారు. అర్బన్ విషయంలో అనేక సార్లు మంత్రులను, అధికారులను కలిసి వినతులు అందించినా..లాభం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ పెద్దలు జిల్లాలో అనేక మంది ఉన్నా..నిధులు తేవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.ఖమ్మం, కరీంనగర్, వరంగల్ కు ఓఆర్ఆర్ మంజూరు చేశారు కానీ నిజామాబాద్ పై చిన్నచూపు ఎందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి ఓఆర్ఆర్ తీసుకొస్తానంటూ ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెస్దే.. పిసిసి ప్రెసిడెంట్ జిల్లా వాసి, ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు, చైర్మన్లు ఉన్నారు..రూరల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కు చెందిన వ్యక్తే అయినా నగరానికి రింగురోడ్డు తేలేకపోయారని విమర్శించారు. సీఎం వైయస్సార్ సమయంలోనే జిల్లాకు 52 కిలోమీటర్ల ఓఆర్ఆర్ ప్రణాళిక సిద్ధమైందన్నారు. ఏళ్లు గడుస్తున్న పూర్తి కావడం లేదు అన్నారు. కేవలం 11 కిలోమీటర్ల బైపాస్ రోడ్డును 12 ఏళ్లుగా పూర్తి చేయకుండా నత్తనడకన నడిపిస్తున్నారని విమర్శించారు. అలాగే ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కు ఆయా అభివృద్ధి పనుల కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ 5,620 కోట్లు నిధులు వచ్చాయన్నారు. కానీ నిజామాబాద్ కు మాత్రం విస్మరించారన్నారు.నిజామాబాద్ అర్బన్ లో 30 ఏళ్లుగా మాస్టర్ ప్లాన్ అటకెక్కిందని, క్రీడా స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మాధవ నగర్ బ్రిడ్జి, అర్సపల్లి బ్రిడ్జి స్థల సేకరణ అసంపూర్తిగా మిగిలిపోయాయని చెప్పారు. కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. ముఖ్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇస్తామని చెప్పిఇప్పటి వరకు ఉలుకూ పలుకు లేదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు నిండుగా వస్తున్నా...రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే బిజెపి పోరాటం ఉధృతం చేస్తుందన్నారు. వచ్చే వారంలో సీఎంని కలుస్తానని, స్పందించకపోతే తమ సత్తా చాటుతామన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు న్యాలం సునీత రాజు, మఠం పవన్, చింతకాయల రాజేందర్, కల్పే చిరంజీవి, జగదీష్ కులకర్ణి, పసునూరి రాము మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.





## భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వినియోగించాలి

**ముస్తాబాద్ మే 23 (జనంసాక్షి)**

రైతులు భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేయడం ద్వారా పప్పు జాతి పంటలతో పంట మార్పిడి, పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా అధిక దిగుబడితోపాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ పి మాధవి, రైతులకు సూచించారు. చిప్పలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ పి మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు తోపాటు సాగు నీటి పరీక్ష ప్రతి రైతు చేసుకోవాలని, మట్టి నమూనా ఎలా తీసుకోవాలో వివరించారు. రైతులకు రైతులు వరి పంటలో సన్న రకాలను సాగు చేయవచ్చని, ఆర్ఎన్ఆర్ 15048, 1638, , జైశ్రీరామ్ వంటి రకాలను సాగు చేసి ప్రభుత్వం నుండి వచ్చే బోనస్ను పొందవచ్చని రైతులకు డా. ప్రీతిక సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏవో అనూష,మాచెట్టి లచ్చయ్య, ఉపసర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రం, ఏఎంసి డైరెక్టర్ సుద్దాల రాజయ్య, వార్డు సభ్యులు, ఏఈఓ నరేష్, సెక్రెటరీ నరేష్, కళాశాల విద్యార్థులు ఆదిత్య, రిషిత, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన వొడితల ప్రణవ్

### కార్యకర్తలకు ఆపదవస్తే ముందుటాడని మరోకసారి రుజువు

**జమ్మికుంట, మే 23 (జనం సాక్షి):**
కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త తన కుటుంబంగా భావించి, కార్యకర్తలకు ఆపద వస్తే ముందుండి ఆ కుటుంబానికి పెద్ద దిక్కులాగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నిలబడతారని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మహమ్మద్ సలీం పాషా కుటుంబానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ద్వారా శనివారం 50,000 వెయ్యిల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేయగా వారు భావోద్వేగానికి లోన్ అవడంతో వారిని నాయకులు ఓదార్చారు.అనంతరం వారు మాట్లాడుతూ మాలో ఒకడిగా ఉన్న సలీం పాషా మరణం బాధాకరమని, కార్యకర్తలకు భరోసాను ఇస్తూన్న హుజూరాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలబడడంతొ మానవతా వాదిగా నిలిచారని తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాది హత్య హేయమైన చర్య

### దుండగుల అరెస్టు కు న్యాయవాద పరిషత్ డిమాండ్

**నిజామాబాద్ సిటీ మే 23: జనంసాక్షి**



హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ వద్ద న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ పై జరిగిన కిరాతక దాడిని, ఆయన విషాద మరణాన్ని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ హత్య ముమ్మాటికి హేయమైన చర్యగా పేర్కొన్నారు.దుండగులు పథకం ప్రకారం కారుతో న్యాయవాదిని ఢీకొట్టి పారిపోయారని, ఆయన ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలియడం తీవ్రగ్ర్భ్రాంతిని కలిగిస్తోందన్నారు.ఈ ఘటనను తర్వాత హత్య కేసుగా మార్చడం న్యాయవాదుల సమాజంలో భయం , ఆందోళనను సృష్టించింది.ఈ ఘటనపై సమగ్రమైన, నిష్పక్షపాతమైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరిపించాలని న్యాయవాద పరిషత్ డిమాండ్ చేస్తున్నట్లు, అలాగే పోలీసు అధికారులు సంబంధిత వ్యక్తులందరినీ గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ హత్యకు సంబంధించినది ప్రత్యేక కోర్టు లను ఏర్పాటు చేసి నేరస్థులపై త్వరిత గతిన విచారణ చేపట్టాలని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కు న్యాయం కోసం న్యాయవాదుల సమాజం మొత్తం ఐక్యంగా నిలబడుతుంది మరియు శోకతప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని న్యాయవాద పరిషత్ తెలియజేస్తుంది ఆయన పేర్కొన్నారు.

## వేసవిలో జాగ్రత్తలు పాటించాలి ఎంపీడీవో

**ముస్తాబాద్ మే 23 (జనంసాక్షి)**



ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో లచ్చులు మాట్లాడుతూ వేసవిలో జాగ్రత్తలు పాటించుకుంటూ పనులు నిర్వహించాలని అందరికీ మంచినీళ్లు అందేలా చూడాలని ఎండల తీవ్రత దృష్ట్యా ఆరోగ్యాన్ని కూడా చూసుకుంటూ పనులు చేయాలని సూచించిన ఎంపీడీవో లచ్చాలు గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ గ్రామ కార్యదర్శి నవ్య , ఏపీవో ఆనంద్ భూపాల్ రెడ్డి వెంకటేష్ ఎలగందుల నరసింహులు నవీన్ చింతల వెంకటేష్ పి రాజు ఈ నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంజన్న సేవలో ఎస్పీ అశోక్ కుమార్

**మల్యాల మే 23 (జనంసాక్షి)**



తెలంగాణలో శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎస్పీకి ఉప ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ శేష వస్త్రం కప్పి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్,స్థానిక ఎస్సై నరేష్ తదితరులు ఉన్నారు.

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

**నిజామాబాద్ అర్బన్ మే 23 జనం సాక్షి :**



నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా వి.భుజంగరావు నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులు వెలువరించగా, శనివారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ భుజంగరావును వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు..

### - టూ టౌన్ సీఐ ప్రసాదరావు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



గంజాయి విక్రయించినా, సేవించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీ, సిర్కే చౌరస్తా, ఆటోస్టాండ్, టీస్టాళ్లు, పాన్ షాపులు,ప్రభుత్వ హైస్కూల్ ప్రాంతం,కేకే నగర్తో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ ఎం.రాజ్కుమార్, నార్కోటిక్ బృందం సంయుక్తంగా శనివారం జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... గంజాయి,ఇతర మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ ఎం. రాజ్కుమార్,పెద్దపల్లి నార్కోటిక్ టీమ్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ సిబ్బంది,స్థానిక పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



## చల్లూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన

**వీణవంక మే 23 (జనం సాక్షి)**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్త అవగాహన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ' తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు,వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం రోజున వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో గల రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుంది. నెల రోజులనుంచి వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రవణ్, సుమారు 60 మంది అభ్యుదయ రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



**గన్నేరువరం, మే 23 (జనంసాక్షి):**

గన్నేరువరం మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు గ్రామ ప్రజలను కోరారు. ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం 24 వ తేదిన ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో బీపీ, షుగర్, ఎత్తు, బరువు, (జి.ఆర్.బి.ఎస్) ఈసిజి ఉచితంగా పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేస్తామని వైద్య బృందం తెలిపారు.




## యువకుడు ఆత్మహత్య



**మల్యాల మే 23 (జనం సాక్షి)**

లంబాడిపెల్లి గ్రామనికి చెందిన గంధం అఖిలేష్ (23) శనివారం ఉదయం 7 గంటల సమయంలో కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉండడానికి గమనించి పోలీసులకు సమాచారం అందించారు.అఖిలేష్ బొంబాయిలో కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడని వారం క్రితమే తన ఇంటికి వచ్చినాడని కుటుంబ సభ్యులు తెలిపారు.గతంలో ఒక అమ్మాయిని ప్రేమించాడని ప్రేమ వ్యవహారం వలన లేక మరి ఇతర కారణాల చేతనైన ఆత్మహత్య చేసుకుని ఉంటాడని తండ్రి గంధం లక్ష్మణ్ ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## నిత్య అన్నదానానికి భక్తుని విరాళం

**మల్యాల మే 23 (జనంసాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదనానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటి గూడ చెందిన ఉప్పు కిరణ్ శ్రీలత దంపతులు 1 లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కిరణ్ కు ఉప ప్రధాన అర్చకులు మారుతీ ప్రసాద్ శేష వస్త్రం కప్పి దంపతులను ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.



## నిజామాబాద్ రీజియన్ లో టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**నిజామాబాద్ అర్బన్ మే 23 జనంసాక్షి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ పరిధిలోని నిజామాబాద్-1, నిజామాబాద్-2, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోలలో ఉద్యోగుల కోసం క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడినట్లు రీజియన్ మేనేజర్ టి. జోష్నా తెలిపారు.ఈ సందర్భంగా మహిళా మరియు పురుష ల కోసం 100 మీటర్ల పరుగుపందెం, మ్యూజికల్ చైర్ తదితర క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.పోటీల్లో విజేతలైన ఉద్యోగులకు బహుమతులను నిజామాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మధుసూదన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు. ఉద్యోగులు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భిక్కనూరులో విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం

### ఎంసెట్,జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకుల పంట!




**భిక్కనూరు మే 23 (జనంసాక్షి మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదలైన ప్రవేశపరీక్షల ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు ఘన కీర్తిని తీసుకువచ్చారు. 2023-24 విద్యాసంవత్సరపు బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ర్యాంకుల వివరాలు...నాగర్తి ప్రజ్ఞ ఇటీవల విడుదలైన తెలంగాణ ఎంసెట్ (ఇంఖఅఖ) ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 2814 వ ర్యాంకు సాధించడంతో పాటు, ప్రతిష్టాత్మక జేఈఈ మెయిన్స్ (ఏఇఇ ఓజీతినిబ) పరీక్షలో జాతీయ స్థాయిలో 8003 వ ర్యాంకు సాధించి డబుల్ ధమాకా సృష్టించింది.ఏనుగు సిరివెన్నెల ఎంసెట్ ఫలితాలలో తన ప్రతిభను చాటుకుంటూ రాష్ట్రస్థాయిలో 7321 వ ర్యాంకు కైవసం చేసుకుంది.విద్యార్థుల ఈగొప్ప విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి ప్రతిభ చాటిన నాగర్తి ప్రజ్ఞ, ఏనుగు సిరివెన్నెలలను శాలువాలతో ఘనంగా సత్కరించి,స్వీట్లు తినిపించి అభినందించారు."క్రమశిక్షణ,నిరంతర కృషి, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించగలరని మావిద్యార్థులు నిరూపించారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి." పాఠశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి ఈకార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు జైపాల్ రెడ్డి ,మురళీధర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండల కేంద్రంలో ఇంతటి మంచి ర్యాంకులు సాధించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తాళం వేసిన ఇండ్లే వారి లక్ష్యం

- 6 మంది సభ్యుల దొంగల ముఠా అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డి,ఎస్పీ నాగేంద్ర చారి

**సిరిసిల్ల టౌన్ మే 23 (జనం సాక్షి)**

సిరిసిల్ల జిల్లాకు చెందిన 6 మంది దొంగల్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి,ఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల బివై నగర్ కు చెందిన ఆడెపు రవి అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించు కుని పగటి సమయాల్లో పట్టణంలో రెక్కి నిర్వహించి తన స్నేహితులు సామల బాల కిషన్, బోదాస్ గోపి, వేముల సాయి చరణ్ రెడ్డి, గాజులవేణి అరుణ్ కుమార్, మూల అభిలాష్ లతో, ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడు తున్నట్లు తెలిపారు. ఆడెపు రవి గతంలోనూ 18 దొంగతనం కేసులలో నిందితుడని పేర్కొన్నారు. గత నెల 26న నుండి ఈనెల 21 వరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు ఇండ్లలో రాత్రి సమయాల్లో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారని, ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 23న ఉదయం నిందితులు దొంగతనం చేద్దా మన్న ఆలోచనతో ఆటోలో సిరిసిల్లకు వస్తుండగా ఎల్లమ్మ సర్కిల్ వద్ద అదుపు లోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదు పులోకి తీసుకున్న నిందితులను విచారిం చగా దొంగతనం చేసిన బంగారు ఆభర ణాలు ముస్తాబాద్ లోని కస్తూరి సాయి తేజకి కొన్ని బంగారు వెండి ఆభరణాలు వేములవాడలోని శీలం సంతోష్ రెడ్డికి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినట్లు చెప్పగా వారి వద్ద నుండి 17,5 గ్రాముల బంగారు అభరణాలు 14.5 తులాల వెండి మూడు ద్విచక్ర వాహనాలు ఒక ఆటో రెండు సెల్ ఫోన్లు నగదు 1500 రూపాయలు స్వాధీనపరచుకొని శనివారం రిమాండ్ తరలించినట్లు డీఎస్పీ తెలిపారు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పుల్కం శ్రీనివాస్, శ్రీకాంత్, మారుతి, రవి, నాంపల్లి శ్రీనివాస్, నాగరాజులను అభినందించారు.




## వరి కొయ్యలను కాల్చవద్దు

### తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్



**సైదాపూర్ మే 23 (జనం సాక్షి)**

పంట కోత తర్వాత మిగిలే వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల భూమిలోని తేమ ఆవిరై, పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాములు నశిస్తాయి. దీనివల్ల భూసారం పూర్తిగా దెబ్బతిని, పెట్టుబడి ఖర్చులు పెరిగి, చివరికి దిగుబడి తగ్గుతుంది. పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు చట్టరీత్యా కూడా ఇది నేరం.కొయ్యలు కాల్చడం వల్ల కలిగే మంటల తీవ్రతకు నేలలోని సేంద్రీయ కర్బనం కాలిపోయి, భూమి గట్టిపడుతుంది.ఉపయోగకర జీవుల మరణం: మొక్కలకు అవసరమైన పోషకాలను అందించే మిత్రపురుగులు, సూక్ష్మజీవులు చనిపోతాయి.వాతావరణ కాలుష్యం పొగ మరియు దుమ్ము కణాలు గాలిలో కలవడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడి ప్రజారోగ్యానికి హాని కలుగుతుంది.రైతులు పాటించాల్సిన విషయం వరి కొయ్యలను పొలంలోనే కాల్చేయకుండా, రోటవేటర్ లేదా కల్టివేటర్ సహాయంతో నేలలో కలియదున్నాలి.ఇలా చేయడం వల్ల కొయ్యలు భూమిలో కుళ్లిపోయి, మంచి సహజ ఎరువుగా మారి భూమి సారవంతం అవుతుంది.వ్యవసాయ శాఖ సూచనల మేరకు వ్యర్థాలను కుళ్లింపజేసే సూక్ష్మజీవుల ద్రావణాలను వాడవచ్చు.వరి కొయ్యలు తగలబెట్టడం చట్టరీత్యా నేరం, దీనివల్ల రైతులకు జరిమానా పడే అవకాశం కూడా ఉంది. పూర్తి వివరాలకు, సలహాల కోసం సమీపంలోని వ్యవసాయ అధికారులను అడగాలని సూచించారు

# లక్ష్యాల సాధనే ధ్యేయం.. ఉత్పత్తి పెంపుపై విస్తృత చర్చ..



○ఆర్జీ-1 ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు ఘనంగా నిర్వహణ..

○రవాణా, మార్కెట్ సవాళ్లు, కార్మిక సంక్షేమంపై అధికారుల దృష్టి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా సాధించడమే ప్రధాన ధ్యేయంగా ఆర్జీ-1 ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడ్డాయి. ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం జీడీకే సి.ఎస్.పీ (సి ఎస్ పి), ఏరియా వర్క్‌షాప్ లో, సాయంత్రం ఆర్సీఓఏ క్లబ్‌లో వివిధ విభాగాలతో ఈ సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో సంస్థ చేరుకోవాల్సిన ఉత్పత్తి లక్ష్యాలు, ఎదురవుతున్న సాంకేతిక, మార్కెట్ సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా సమగ్రంగా వివరించారు. ప్రతి విభాగం తమ పనితీరు, లక్ష్య సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలనువివరించగా,సమావేశంసుదీర్ఘంగా కొనసాగింది.

**ఉత్పత్తి పెంపుపై వ్యూహాత్మక చర్చ**
ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి అనుసరించాల్సిన ప్రణాళికలు, ఉత్పాదకత పెంపు చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గనుల్లో పనితీరును మెరుగుపరచడం, సమయపాలనతో ఉత్పత్తిని పెంచడం, యంత్రాల వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.

**రవాణా లక్ష్యాల సాధనపై దృష్టి**
బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా నెలవారీ రవాణా (డిస్పాచ్) లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన చర్యలపై సమావేశంలో సమీక్షించారు. రవాణా వ్యవస్థలో సమన్వయం పెంపు, ఆటంకాలు తొలగింపు, సమర్థవంతమైన డిస్పాచ్ నిర్వహణపై అధికారులు సూచనలు చేశారు.

**మార్కెట్ సవాళ్లను ఎదుర్కొనే దిశగా చర్యలు**
ప్రస్తుత పోటీ మార్కెట్ పరిస్థితుల్లో సంస్థను లాభాల బాటలో నడిపించేందుకు ఖర్చు నియంత్రణ, నాణ్యత మెరుగుదల, సమర్థవంతమైన ఉత్పత్తి విధానాలపై అధికారులు చర్చించారు. మార్కెట్ పోటీని తట్టుకుని సంస్థను మరింత బలోపేతం చేయాలంటే అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం**
ఉద్యోగులు, కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆర్జీ-1 పరిధిలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలంటే ప్రతి విభాగం సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. లక్ష్య సాధనలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐఈడీ ఏజీఎం ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, సివిల్ డీజీఎం ఫైడీశ్వర్, ధనలక్ష్మి భాయి, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం జితేందర్ సింగ్, చంద్రశేఖర్, నారాయణమూర్తి, రాజ్‌కుమార్, హరీష్, స్టాట్యుటరీ మేనేజర్ సుదీర్ జక్కుల్‌వార్, సీనియర్ పీవో శ్రవణ్‌కుమార్, అధికారులు రాజన్న, బ్రహ్మాజీ రావు, అశోక్‌రావు, సురేష్, జస్వంత్ తదితరులతో పాటు ఫిట్ సెక్రటరీలు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దారి సమస్యపై ప్రధాని కి పిర్యాదు చేసిన వార్డు సభ్యురాలు.

**- ఫిర్యాదు పై దర్యాప్తు చేస్తున్న మెట్టుపల్లి సీ. ఐ సురేష్ బాబు.**



**మల్లాపూర్,మే 23 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సంధి రెడ్డి సాగర్ రెడ్డి మరియు ఇతరులు మా యొక్క తాతల కాలం నాటి పొలంలో దున్నడానికి ట్రాక్టర్లు తీసుకొని వెళుతుంటే దారి కి అడ్డువచ్చి మీకు ఇలా దారిలేదు ఏమి లేదు అని బెదిరిస్తున్నారు. అని ఇటీవలే అనగా తేది 30-03-2026 రోజున ప్రధాన మంత్రి మోడీ కి 14 వ వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి పిర్యాదు చేసారు. ఇట్టి విషయమై శనివారం రోజు మెట్పల్లి సీ. ఐ సురేష్ బాబు వారి పొలం వద్దకు వచ్చి ఎంక్వయిరీ చేసారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, మాజీ జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు,మల్లాపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో కూలి మృతి..



**గన్నేరువరం, మే 23 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన మునిగంటి రాయమల్లు వయస్సు (65) సంవత్సరాలు వడదెబ్బతో ఈనెల 21వ తేదీ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు మృతుని కుమారుడు సంపత్ తెలిపారు. రోజువారి పనిలో భాగంగా గురువారం కూలి పనికి వెళ్లిన రాయమల్లు, తీవ్రమైన ఎండల కారణంగా అస్వస్థతకు గురయ్యాడు. గతం వారం రోజులుగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండడంతో వ్యవసాయ పనులకు వెళ్లి రైతులు, కూలీలు ఆయా వర్గాల ప్రజలు అతలాకుతుల అవుతున్నారు.

# వీధి కుక్కల నిర్మూలన

మల్లాపూర్,మే23(జనంసాక్షి)
మండల కేంద్రం లో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడం తో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో కుక్కలను పట్టి పారదోలే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను మల్లాపూర్ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్, భుక్యా శేఖర్,షబ్బీర్,ముత్యాల గంగా రాజం,ఎనుగంటి నరేష్, మొరపు గంగారాజం,అరికుప్పల చిన్న రాజం, కాషవత్తుల గంగారెడ్డి,శనిగారపు నరేష్ కదుర్క రాజేందర్,అల్లె చంద్రయ్య, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## విద్య వ్యవస్థ పై బిఆర్ఎస్ విమర్శలు

**ముస్తాబాద్ మే 23 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్య వ్యవస్థ నిర్వీర్యం. ముఖ్యమంత్రి చేతిలో విద్య బాధ్యతలు కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను పూర్తిగా అధ్వానంగా తయారు చేసింది. ప్రైవేట్ వ్యవస్థకు పని చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం. బిఆర్ ఎస్ హయాంలో విద్యను ఎంతో బలోపితం చేసింది. ఏ జిల్లాలో చూసిన ప్రైవేట్ పాఠశాలలలోనే విద్యను కొనసాగిస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వెంటనే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చికోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ దొమ్మట రవీందర్ రెడ్డి, కొండం శ్రీనివాస్ గౌడ్, శీలం స్వామి, వెంకన్న, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**ముస్తాబాద్ మే 23 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన పుల్లూరి అనిత కు 23000, వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణి చేశారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేయించుకోలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని గూడూరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చాకలి బాబు అన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుల్లూరి మధు, సీనియర్ నాయకులు చాకలి రాజశేఖర్, బత్తిని అనిల్, మహేష్, శంకరయ్య పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన సౌదీ సేవ సమితి మిత్రులు



**కథలాపూర్ మే 23 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని దండిక అనిల్ ఇటీవల ఆరోగ్యం బాగాలేక మరణించిన అనిల్ మృతి కి సంతాపం తెలిపి అనిల్ కు ఇద్దరు కూతుర్లు ఉన్న విషయం తెలిసి సౌదీలో ఉన్న తోటి స్నేహితుడు అనిల్ అకాల మరణాన్ని చింతిస్తూ సౌదీ మిత్రుల సహకారంతో సౌదీ ఎన్నారై సేవా సమితి సభ్యులు అనిల్ కుటుంబ సభ్యులకు 50,000=00వేల రూపాయల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

## జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినపిఎసిఎస్ చైర్మన్ శపథం రెడ్డి



**పిట్లం మే 23(జనం సాక్షి)**
పిట్లం మండల పరిధిలోని చిల్లర్గి, రాంపూర్, గౌరారం, తండా గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం చిల్లర్గి ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పిఎసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే జొన్న కు మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం జొన్నలు క్వింటాలి కి 3699 రూపాయల మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారుల వద్ద పంటను అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే నేరుగా విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని రైతులకు పిలుపునిచ్చారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్, చిల్లర్గి సర్పంచ్ రాధా మురళీధర్ గౌడ్, ఇమ్రోజ్,పిఎసిఎస్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే ముందు అనుమతిని తనిఖీ చేసుకోండి

**ముస్తాబాద్ మే 23 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల వివరాలను అధికారిక వెబ్‌సైట్ బతితీతిఇతిశ్రీశ్రీజీటవనీ.ఇనీఎలో పొందుపరిచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ బి. జగన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే క్రమంలో, ఆయా పాఠశాలలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు ఉన్నాయో లేదో వెబ్‌సైట్ ద్వారా ముందుగా నిర్ధారణ చేసుకోవాలని ఆయన సూచించారు. గుర్తింపు లేని పాఠశాలల్లో చేరి ఇబ్బందులకు గురికావద్దని పేర్కొన్నారు. మండల కేంద్రంలో గుర్తింపు లేని పాఠశాలలు కొనసాగుతున్నాయి వాటిని అరికట్టేందుకే చిల్డ్రన్స్ పేరుమీద విద్య వ్యవస్థ నడుస్తుంది. ప్రభుత్వ నిబంధన పాటించకుండా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు


# రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

- కామన్ రకం పేరుతో 20 రూపాయల కోత
- ఎమ్మెల్యే విజయ రమణారావు ఏం చేస్తున్నారు
- బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల ఆగ్రహం



**సుల్తానాబాద్, మే 23 (జనంసాక్షి) :**
ఓవైపు రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధ్వజమెత్తారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఎక్కడ లేని విధంగా ఒక పెద్దపల్లి నియోజకవర్గం లోనే రైతులను నిలువునా దోచుకుంటున్నారని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, ఆనుమాల బాపూరావు, మైలారం నారాయణలు ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రైతులను ఆదుకుంటున్నామని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని ఆధారాలతో సహా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరూపిస్తే, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని, ఇది వారికి మంచి పద్ధతి కాదని సిగ్గుచేటన్నారు. మక్కలు వడ్లు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని చెప్పుతున్న నాయకులు సూపర్ ఫైన్ వడ్లకు 23 69 ఇవ్వాల్సి ఉండగా అధికారులు మిల్లర్లు కుమ్మక్కై అన్ని వడ్లను కామన్ రకంగా కొనుగోలు చేస్తూ 20 రూపాయలు కటింగ్ చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని స్పష్టం చేశారు. లక్షల క్వింటాలలో వడ్లు కొనుగోలు చేసిన ప్రభుత్వం 20 రూపాయల డబ్బు ఎవరి జేబులోకి వెళుతుందో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే విజయరమణారావు చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిచేసిన అభివృద్ధికి పనులకు నేటి ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలు వేసుకుంటూ ఊరు నిండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. శిలాఫలకాలే తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు. ప్రస్తుత గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, దాసరి మనోహర్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైనది కాదని గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు తాసిల్దార్ సంతకం సైతం ఫోర్జరీ చేసిన నీచ చరిత్ర తనదని పోచమ్మ కుంటను కబ్జా చేశాడని గోదాములలో 300 మంది హమాలీల వద్ద కమిషన్లు తీసుకున్న చరిత్ర అన్నయ్య గౌడు కు ఉందని ధ్వజమెత్తారు. హమాలీలను దోచుకున్న వ్యక్తి అభివృద్ధి ప్రదాత పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు. వీటితోపాటు సొంత గౌడ కులస్తుల నుండి బ్రాండ్ షాపుల పేరు మీద 9 లక్షల రూపాయలు 71 మంది వద్ద డబ్బులు వసూలు చేసి ఎవరికి లాభాలు ఇవ్వకుండా కనీసం వారు ఇచ్చిన తొమ్మిది లక్షలు ఇవ్వకుండా ఐదు నుండి ఆరు లక్షలు ఇస్తూ, ఇప్పటికీ అనేకమందికి డబ్బులు ఇవ్వని నీచ చరిత్ర అని అన్నారు. బ్రాండ్ షాప్ లో దాచుకున్న డబ్బులు 6 కోట్ల 30 లక్షలు ఉన్నాయన్నారు. సర్పంచ్ గా ఉన్న సమయంలో 26 లక్షల రూపాయల స్కాం జరిగిందని పేర్కొన్నారు. నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప గుడిలో 80 లక్షల రూపాయలు వసూలు చేసి దేవుని సొమ్ము దోసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి పాలనలో గ్రామపంచాయతీలో 30 మంది నుండి 50 వేల రూపాయలు వసూలు చేసి గ్రామపంచాయతీలో ఉద్యోగస్తులుగా నియమించాడని 26 లక్షల రూపాయల గ్రామపంచాయతీ సొమ్మును స్కామ్ చేసి దిగమింగాడని ఆరోపించారు. ఇవే కాక ఇంకా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తి కేవలం ఎమ్మెల్యే మెప్పుకోసం తన గ్రంథాలయ చైర్మన్ పదవిని కాపాడుకోవడం కోసం తప్పుడు ఆరోపణలు దాసరి మనోహర్ రెడ్డి పై చేస్తున్నాడని ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇకముందు మచ్చలేని నాయకుడు దాసరి మనోహర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాను చేసిన తప్పులను పత్రికాముఖంగా వెల్లడించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని శాస్త్రి నగర్ అయ్యప్ప దేవాలయంలో తడిబట్ట స్థానంతో నిరూపిస్తామని నీవు నీతివంతుడివని నిరూపించుకుంటావా, అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి,నాయకులు పసిడ్ల సంపత్,తిప్పారపు దయాకర్, గందే మల్లికార్జున్, పోల్సాని శ్రీనివాస్, మహమ్మద్ రఫీక్, ఎండి వహీద్, కాంపల్లి రాజు,చొప్పరి అరుణ్ కుమార్,ఆరేపల్లి సర్వేశ్,ఆరేపల్లిరాకేష్‌లతోపాటు పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఒకరు మృతి



**సుల్తానాబాద్, మే 23 (జనంసాక్షి)**
సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు సుభాష్ నగర్ కు చెందిన న్యాతరి మొండయ్య (76) వడదెబ్బతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొండయ్య ఇంటిలోనే ఉంటూ తీవ్ర ఎండ వేడిమి తట్టుకోలేకుండా, వడదెబ్బతో మృతి చెందినట్లు కుమారుడు మహేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాగా కుల పెద్దమనిషి మొండయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, మే 23, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రైతులకు జీలుగు విత్తనాలు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగం, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా అందజేస్తున్న జీలుగు విత్తనాలు కేంద్రియ ఎరువులుగా ఉపయోగపడుతాయన్నారు. భూమి లోపట సారం తగ్గిపోయి నప్పుడు నత్రజని స్థాపనకు, అలాగే అనేక రకాల మూలకల స్థాపన కోసం విత్తనాలు ఉపయోగపడుతాయన్నారు. రైతులందరు కోత కాలం మొదలైనప్పుడు కోయకాలను నాటకుండా ఉండి కోయకాలను దున్ని దానిలో జీలుగు విత్తనాలు వేసినట్లయితే మంచి సారవంతమైన భూమి ఏర్పాడి మంచి పంట వస్తున్నారు. ఈ మధ్యకాలంలో రైతులందరూ కోయకాలను కాల్చివేయడం వలన చుట్టు ప్రక్కల ఉన్న చెట్లు, కోయకాలు కాలిపోయి ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు చనిపోయి భూమి సారం తగ్గుతున్నారు. రైతులందరూ కోయకాలను కాల్చివేయవద్దని కోరారు. పచ్చిరొట్ట ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న వాటన్నింటిని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి పెంచుకునే విధంగా రైతులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగిడి సత్తయ్య, పిల్లి కిషన్, డైరెక్టర్లులు పాల్గొన్నారు.

### అడవిశ్రీరాంపూర్లో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

# కార్యక్రమం విజయవంతం

**ముత్తారం మే 23(జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు..ఈ సందర్భంగా రైతులు తక్కువ ఖర్చు,ఎక్కువ దిగుబడిపై శాస్త్రవేత్తల సూచనలు భాగంగా డా. ఎస్ రమేష్ మాట్లాడుతూ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలోని అనేక అజెండా అంశాలపై స్పష్టంగా,విపులంగా రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వినియోగం, సాగు ఖర్చులు తగ్గించడం, పంట మార్పిడి,మార్కెట్‌కు అనుగుణంగా పంటల ఎంపిక,సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలను వివరించారు. అలాగే రసాయనాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సిఫారసు చేసిన మోతాదు లను సరిగ్గా పాటించాలని సూచించారు. పిచికారీ సమయంలో రక్షణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు...ముత్తారం మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష మాట్లాడుతూ రైతులతో పరస్పర చర్చ జరిపి,వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందుందని. వ్యవసాయ విస్తరణ సేవల ప్రాముఖ్యతను వివరించి,శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగు బడులు పెంచుకోవచ్చని సూచించడం తో పాటు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ మాట్లా డుతూ, రైతులను ప్రోత్సహించడానికి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 2-3 ఎకరాలలో మోడల్ విలేజ్ తరహా ప్రదర్శన క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే శాస్త్ర వేత్తలు ఇలాంటి కార్యక్రమా లను తరచుగా నిర్వహిస్తే రైతులకు మరింత ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలేఖ తోపాటు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





### లో వోల్టేజ్ విద్యుత్ సమస్య తీర్చడానికి

# ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**ఎల్లారెడ్డిపేట, మే 23, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రెండవ బైపాస్ లో వోల్టేజ్ సమస్యతో గత కొంతకాలంగా సతమతమవుతున్న విద్యుత్తు వినియోగదారుల సమస్య తీర్చడానికి 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను శనివారం ఏర్పాటు చేసినట్లు ఎన్పీడీసీఎల్ ఏఈ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. బైపాస్ రోడ్‌లోని మున్నూరుకాపు సంఘం భవనం వద్ద 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్పీడీసీఎల్ ఏఈ పృథ్వీధర్ గౌడ్ మాట్లాడుతూ సంస్థకు యూనిఫామ్ లైన్ చార్జీ సర్వీస్ కింద మున్నూరుకాపు సంఘం తరపున 10 వేల రూపాయాలు చెల్లించినందున 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌తో పాటు త్రీఫేస్ మీటర్ బిగించి 11 విద్యుత్తు స్తంభాలతో పాటు లైన్ వేయడం జరిగిందన్నారు. దీంతో రెండవ బైపాస్‌లోని విద్యుత్ వినియోగదారులకు ఇక లో వోల్టేజ్ సమస్య తీరినట్లేనని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్, జిల్లా ప్రచార కమిటీ ప్రతినిధులు సిరిపురం మహేందర్, చకినాల నారాయణ, సిరిపురం రాజిరెడ్డి, జవ్వాజి లింగం, ఉప్పుల రవి, బాద రమేష్, వడ్నాల రాజు, మేగి నర్సయ్య, నాయకులు పిల్లి కిషన్, ఎన్పిడిసిఎల్ లైన్‌మెన్ లక్ష్మిరాజ్యం, అసిస్టెంట్ హెల్పర్లు వెంకటేష్, దాసులు పాల్గొన్నారు.

## కార్మిక నేతకు ఆత్మీయ సన్మానం..

గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డికి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు గాను యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జాహెద్ పాషా ఘనంగా సన్మానించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో మిర్యాల రాజిరెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా జాహెద్ పాషా మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా కార్మిక నేతగా కొనసాగుతున్న రాజారెడ్డి కార్మికుల హక్కులను సాధిస్తూ కార్మికుల సమస్యలను నిరంతరం పరిష్కరించిన ఆయన భవిష్యత్తులో మరెన్నో పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పలువురు కార్మిక నేతలు రాజిరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు అడ్డగట్ల గోపి, నూతి రాజ్ కుమార్, జనగామ మల్లేష్, దూట శేషగిరి, చల్ల రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

